


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 177 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 19 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015


# అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు

**- నేటి నుంచి ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లు ప్రారంభం - బడ్జెట్ సమావేశాల ముగిసే వరకూ స్టాళ్ల నిర్వహణ - స్టాళ్ల ద్వారా ప్రఖ్యాత గాంచిన చేనేత వస్త్రాల విక్రయం - అమ్మకానికి పొందూరు షర్టులు పంచెలు, కండువాలు - మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, బందరు పట్టు చీరలు కూడా విక్రయం - చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచడమే లక్ష్యం : మంత్రి సవిత**





**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, బజార్లు, వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. పండగ సమయాల్లో భారీ డిస్కౌంట్లు అందజేస్తూ చేనేత వస్త్రాల వినియోగం పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే కాకుండా ఆదాయం ఆర్జించేలా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అసెంబ్లీకి, శాసన మండలికి వస్తున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచే లక్ష్యంతో గురువారం నుంచి బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ ఆప్కో ఆధ్వర్యంలో 12 స్టాళ్లను చేనేత, జౌళి శాఖాధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తయారవుతున్న ప్రఖ్యాతగాంచిన చేనేత ఉత్పత్తులను ఈ స్టాళ్లలో విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నారు. పొందూరు షర్టులు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు ఇంటిళ్లపాది వినియోగించుకునే రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి అందుబాటులో ఉంచనున్నారు. లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను సైతం అమ్మకానికి పెట్టనున్నారు. గురువారం ఈ స్టాళ్లను ప్రారంభించి, అమ్మకాలు ప్రారంభించనున్నారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత బుధవారం పరిశీలించారు. ఏయే వస్త్రాలు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే ప్రపంచ ప్రఖ్యాతగాంచిన చేనేత వస్త్రాలను, పట్టు చీరలను అమ్మకానికి పెట్టాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. చేనేత స్టాళ్లతో పాటు ఫొటో స్టాల్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చేనేత దుస్తుల వినియోగం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారా లోకేశ్ దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహా పలువురు ప్రముఖులు చేనేత ఎగ్జిబిషన్లు సందర్శన, వారు చేనేత వస్త్రాల కొనుగోలు చేసిన, ధరించిన దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. నేతన్నలతో సీఎం చంద్రబాబు నాయుడు సంభాషిస్తున్న దృశ్యాలు కూడా ఎగ్జిబిషన్లో ప్రదర్శనకు పెట్టారు.

**చేనేత అమ్మకాలు పెంచడమే లక్ష్యం : మంత్రి సవిత**

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికవృద్ధి కలిగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చేనేత వస్త్రాల అమ్మకం, వినియోగం పెంచేలా చేనేత ఎగ్జిబిషన్లు, బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ చిన్న వేడుకగాని, పండుగాని వచ్చినా ప్రత్యేక డిస్కౌంట్లతో చేనేత దుస్తుల అమ్మకాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం నుంచి వచ్చే నెల ఏడో తేదీ వరకూ ఈ స్టాళ్లు నిర్వహిస్తామన్నారు. చేనేత దుస్తుల వినియోగం పెంచడమే లక్ష్యంగా ఈ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో వస్తుంటారన్నారు. వారంతా చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం ద్వారా, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రజలంతా వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించడం ద్వారా సంప్రదాయమైన చేనేత వృత్తికి వెన్నుదన్నుగా నిలిచేవారవుతారని మంత్రి సవిత తెలిపారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

**- సచివాలయంలో పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి - 30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ - రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్‌కు వివరించారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే 'ఐటీబీ బెర్లిన్' సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటి చెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గత ఏడాది బెర్లిన్ సదస్సులో లభించిన అద్భుత స్పందనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమాలపై కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగా'కర్టెన్ రైజర్స్'ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇటీవల జరిగిన ఉత్సవాలను బాగా నిర్వహించినందుకు ఏపీటీఏ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో ఒ ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్థిక శాఖ ఎస్వో లక్ష్మీ, ఏపీటీఏ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కొలుసు పార్థసారధి

**- ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీ ఆవిష్కరణ**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలక స్థానం కలిగి ఉందన్నారు. పాత్రికేయులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని కొనియాడారు. వారి సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీని మంత్రి బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా వంతెనలా పనిచేస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుందని చెప్పారు. ఈ డైరీకి సంపూర్ణ ప్రాయోజకత్వం అందించిన అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్చుతరావు, డైరెక్టర్ బొప్పన నాగభూషణంలను మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పాత్రికేయుల కార్యక్రమానికి కార్పొరేట్ సంస్థలు సహకరించడం శుభపరిణామమని, ఇలాంటి సహకారం సమాజానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, కోశాధికారి ఏడుకొండలు, యూనియన్ నాయకులు జి. విజయకుమార్, గోపీనాథ్, బొప్పన రవికుమార్, మల్లికార్జున రావు, నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ డైరీ పాత్రికేయుల వృత్తి కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరమని మంచి సమాచారం పొందుపరిచారని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# 22ఎ జాబితా నుండి భూముల తొలగింపు మరింత సరళతరం

**- ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్ - పేదలకు లబ్ది చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం - అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** 22ఎ నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఎ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను జారీ చేశామని, ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఎ నిషేధిత భూముల సమస్య రాష్ట్రమంతా ఉందని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్‌గా ఏర్పడి 22ఎ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ది జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు మార్గనిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఎ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు. అలాగే విశాఖలో మాజీ సైనికోద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అందుకే వాటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఏపీ అభివృద్ధికి కీలక అడుగు.. భారీ పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉండవల్లి క్యాపు కార్యాలయంలో బుధవారం 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులపై మాట్లాడారు. మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56 వేల 692 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన వివిధ పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాశ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రజలను మభ్యపెడుతున్న అవాస్తవాల బడ్జెట్

## - రిటైర్డ్ ఐఏఎస్ డా.పి.వి.రమేష్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రజా సంక్షేమం, అభివృద్ధిలను విస్మరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి డా॥ పి.వి.రమేష్ పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ విజయవాడలోని దాసరి భవన్ లో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డా॥ పి.వి.రమేష్ ప్రసంగిస్తూ బడ్జెట్‌లో పేర్కొన్న కేటాయింపులకు వాస్తవిక వ్యయాలకు పొంతన ఉండటం లేదని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా కేవలం 5 శాతం మాత్రమే రాష్ట్ర ఆదాయము పెరుగుతూ 88 వేల కోట్లకు చేరిన రాష్ట్ర ఆదాయం నేటి బడ్జెట్‌లో పేర్కొన్నట్లు లక్ష 25 వేల కోట్లకు ఎలా చేరుతుందని ప్రశ్నించారు. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రూపాలలో గణనీయంగా అప్పులు చేస్తుందని, రాష్ట్ర అప్పులు దాదాపు 14 లక్షల కోట్లకు చేరి అప్పుల ఊబిలోకి ప్రవేశించిందని, నేటి బడ్జెట్‌లో మరో లక్ష కోట్ల రూపాయల రుణాలను ఈ ఏడాది పొందాలని పేర్కొనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3 శాతానికి మించి అప్పులు చేయరాదని 16వ ఫైనాన్స్ కమిషన్ స్పష్టం చేసిందని, గతంలో ఇస్తున్న రెవెన్యూ లోటును నేడు భర్తీ చేయడం లేదని, ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వంపై 4 వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. మాజీ ఐఏఎస్ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కుమార్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డల నిధి, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ,ఎస్టీ, బీసీలకు వృద్ధాప్య పెన్షన్ అందిస్తామని పేర్కొని నేడు బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వారిని మోసగించారన్నారు. ఆర్భాటమైన ప్రచారాలతో వివిధ రకాల ఈవెంట్లతో కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణానికి 4 వేల కోట్లు కేటాయించలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైయస్సార్ సిపి సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉండగా నేటి బడ్జెట్‌లో అరకొరగా కేటాయింపులు ఉన్నాయని, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే విధంగా బడ్జెట్ రూప కల్పన జరగలేదని విమర్శించారు. గత 20 నెలలుగా 3.30 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన ప్రభుత్వం మరో లక్ష కోట్ల రూపాయల అప్పులను ప్రతిపాదించిందన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోతున్న స్థితిలో ధరల స్థిరీకరణ నిధి కోసం కేవలం 5 వందల కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. 4 వేల కోట్ల రూపాయలతో 4 లక్షల ఎకరాలకు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడానికి కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు. 1970లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్ ఆదాయం కేవలం 50 కోట్లు మాత్రమే ఉండేదని, నేడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్ ఆదాయం 30 వేల కోట్లు రాబట్టాలని నేడు బడ్జెట్‌లో పేర్కొన్నారని, ప్రజలు మద్యం తాగి తులుతూ ఉంటే ప్రభుత్వాలను నడపాలని భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ నేటి బడ్జెట్ సమ్మిళిత వృద్ధికి, అసమానతల తగ్గింపుకు తోడ్పడే విధంగా లేదని, 60 శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత దక్కలేదని, మానవాభివృద్ధికి దోహద పడడం లేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతాంగంలో 70 శాతం పైగా కౌలు రైతులు ఉన్నారని వారికి భద్రత కలిగించే చట్ట రూపకల్పనలో నేటి ప్రభుత్వం విఫలం అయిందని, కౌలు రైతులకు సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు లేవని పేర్కొన్నారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవీ ప్రసాద్ ప్రసంగిస్తూ రాష్ట్ర బడ్జెట్ అప్పుల కుప్ప, అబద్ధాల దిబ్బలా ఉందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని విమర్శించారు. అభివృద్ధి అంటే రంగుల గోడలు, అద్దాల మేడలు కావని, ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి జరగాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ప్రసంగిస్తూ 38 శాతం వ్యవసాయ భూమి గల రాయలసీమలో కేవలం 8 శాతం భూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసే విధంగా నేటి బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ ప్రసంగం అంతా గత ప్రభుత్వం పై విమర్శలు, నేటి ప్రభుత్వ పాలకులపై పొగడ్తలతో కొనసాగిందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ సభ్యులు నరహరశెట్టి నరసింహారావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# "ప్రజలను మోసం చేసిన చంద్రబాబు దగా బడ్జెట్ - కాకాణి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలంలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.కాకాణి గోవర్ధన్ రెడ్డి....చంద్రబాబు బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిట్ట నిలువునా మోసం చేసింది. వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, రైతులకు ఏమాత్రం భరోసానివ్వని బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది...చంద్రబాబు ఎన్నికలనాటి హామీలు అమలు చేయను అని, తన బడ్జెట్ ద్వారా స్పష్టం చేశాడు...ప్రజలు మాటపై నిలబడే జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, మాట ఇచ్చి మోసం చేసే చంద్రబాబు నైజాన్ని గమనిస్తున్నారు...చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడూరు పురంధర్ రెడ్డిని పరామర్శించి, వరిగొండ గ్రామంలో దువ్వూరు సరోజనమ్మ పార్థవదేహానికి నివాళులర్పించిన కాకాణి. చంద్రబాబు రైతులను అన్ని విధాల మోసం చేసి నట్టేట ముంచేశాడు... రైతులకు యూరియా అందించకుండా బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసే విధంగా అనేక అవస్థలకు గురి చేశాడు... చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ఏమాత్రం నిలబెట్టుకోకుండా ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశాడు...చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేస్తున్నానని తన బడ్జెట్ ద్వారా స్పష్టంగా ప్రకటించాడు...రైతులు యూరియా అందక, పంటలకు కనీసం మద్దతు ధర లేక, ఆత్మ హత్యలకు పాల్పడుతున్నా, కుటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు... నెల్లూరు జిల్లాలో రైతులు పండించిన పంటను,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి...జిల్లా అధికార యంత్రాంగం మొక్కుబడిగా ప్రకటనలు చేస్తూ, ప్రజలను అన్ని విధాల మాయ చేయడం తప్ప, ఎక్కడా కూడా ఆచరణలో చూపడం లేదు...జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, దాన్యం సేకరణ ప్రక్రి యను కూడా సమర్థవంతంగా చేపట్టాలి... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల రైతాంగానికి అండగా నిలిచి, పంటలకు కనీస మద్దతు ధర లభించేందుకు రైతుల పక్షాన పోరాడుతాం.

# కార్మికులను వెట్టిచాకిరికి గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఫిబ్రవరి 9వ తేదీన వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం-1976 అమలుకు 50 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.

తొమ్మిదో తేదీ నుండి ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలోని అనేక మండలాల్లో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి వారోత్సవాలుగా అవగాహన సదస్సులు చేపట్టా యి. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు. గోడపత్రిక ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను లేదా ఇతర కార్మికులను వెట్టిచాకిరికి గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఏఆర్డి సంస్థ డైరెక్టర్ షేక్ బషీర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ ఉప కమీషనర్ విజయ్ కుమార్ రెడ్డి, డివిఎంసి సభ్యులు పోలయ్య, బాపట్ల సత్యవతమ్మ, చక్రం శ్వేత, సుదర్శన్, నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పెంచలయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కార్మిక కోడ్‌ల అమలుపై అభిప్రాయాలను ఆహ్వానించిన కార్మిక శాఖ

**విజయవాడ, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌ల అమలు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించింది. ఈ సంస్కరణలు కార్మిక చట్టాలను సరళీకరించి ఆధునికీకరించడం లక్ష్యంగా చేపట్టినవని శాఖ తెలిపింది. కార్మికుల హక్కులను రక్షిస్తూ, పరిశ్రమలకు సులభతరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం 29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా సమీకరించింది. అవి - కోడ్ ఆన్ వేజెస్, 2019; ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020; కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020; ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్, 2020. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక మార్పులు, మారుతున్న ఉపాధి విధానాలకు అనుగుణంగా ఈ కోడ్‌లు రూపొందించబడ్డాయి. అనేక చట్టాలను నాలుగు సమగ్ర కోడ్‌లుగా మార్చడం, సింగిల్ రిజిస్ట్రేషన్, సింగిల్ లైసెన్స్, సింగిల్ రిటర్న్ విధానం ద్వారా అనుసరణ భారాన్ని తగ్గించడం ముఖ్య లక్ష్యాలు. కనీస వేతనాలను అందరికీ వర్తింపజేయడం, వేతన రక్షణను బలోపేతం చేయడం, అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత విస్తరించడం కూడా ఈ సంస్కరణల భాగం. డిజిటల్ వ్యవస్థలు, వెబ్ ఆధారిత తనిఖీలు ద్వారా పారదర్శకత పెంపు, కొన్ని నేరాలకు శిక్షల సరళీకరణ, వివాదాల పరిష్కారానికి వ్యవస్థీకృత విధానాలు, కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి మెరుగైన నిబంధనలు కూడా ఈ కోడ్‌లలో ఉన్నాయి. 2025 డిసెంబర్ 30న కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ రూల్స్‌ను విడుదల చేసింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020 మరియు కోడ్ ఆన్ వేజెస్, 2019 కింద ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసింది.


ఈ నోటిఫికేషన్లు కార్మిక శాఖ అధికా రిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగులు, కార్మి కులు, యజమానులు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమ సంఘాలు, వృత్తి సంఘాలు, పౌర సమాజ సంస్థలు మరియు సాధారణ ప్రజలు డ్రాఫ్ట్ నిబంధనలను పరిశీలించి, సూచించిన గడువులోగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్మిక శాఖ కోరింది. అభ్యంతరాలు, సూచనలు లిఖితపూర్వకంగా కమిషనర్ ఆఫ్ లేబర్‌కు లేదా నోటిఫికేషన్‌లో పేర్కొన్న అధికారిక ఇమెయిల్/పోర్టల్ ద్వారా పంపవచ్చు. గడువులోగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి తుది నియమాలు రూపొందిస్తామని అధికారులు తెలిపారు. కార్మికులు మరియు పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్యంగా అమలు చేయడమే ఈ సంప్రదింపుల లక్ష్యమని శాఖ స్పష్టం చేసింది. నోటిఫికేషన్ల ప్రకారం, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020కు సంబంధించిన సూచనలు సమర్పించేందుకు చివరి తేదీ 15 మార్చి 2026 కాగా, కోడ్ ఆన్ వేజెస్, 2019కు సంబంధించిన సూచనలు సమర్పించేందుకు 30 మార్చి 2026ను గడువుగా నిర్ణయించారు.

# అత్యంత వైభవంగా ఆంజనేయ స్వామికి సింధూరంతో సహస్రనామార్చన









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని పప్పుల వీధి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ఆంజనేయ స్వామి వారికి సింధూరముతో సహస్ర నామార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

సింధూరంలో ఆంజనేయ స్వామి వారి డాలర్లకు పూజ చేయడం జరిగినది తదుపరి స్వామి వారి (504) డాలర్లను భక్తులకు వితరణ చేయడం జరిగినది. తదుపరి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించాము.

పై కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించి సింధూరం పెట్టుకొని స్వామివారి డాలర్ ను స్వీకరించారు. పై కార్యక్రమం జై శ్రీ రామ హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

# తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలక పాత్ర : రాష్ట్రపతి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలక పాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి.

# అర్జీలను రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా పరిష్కరించాలి



**తిరుపతి, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్‌గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న దానిలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక-ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి, డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి, ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాదిలాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సంద ర్భంగా స్పష్టం చేశారు. "అక్షర ఆంధ్ర" అక్షరాస్యతను ప్రోత్సహించి ప్రతి పౌరుడిని చదువుకునే సామర్థ్యం కలిగినవారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అక్షర ఆంధ్ర" కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతుందని ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్షరాస్యత ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాక సమాజాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించే కీలక సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి, పారదర్శకత, బాధ్యతతో సమన్వయముతో నిర్వహించాలి అని తెలిపారు. పి 4 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, ఖజానా అధికారి డిడిఓ నారాయణ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, సిపిఓ రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి, ప్రసాదరావు, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్, కార్మిక శాఖ అధికారి లాలు నాయక్, డి ఎస్ ఓ రాజు, అనిమల్ హస్బంండ్రీ జెడి డాక్టర్ రవికుమార్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ కుమార్, భూగర్భ శాఖ అధికారి, బాలాజీ నాయక్, డి ఈ ఓ కుమార్, ఐ సి డి ఎస్ పిడి వసంతా బాయి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్





**పూసపాటిరేగ, (విజయనగరం), (రాజధాని వార్తలు):** పిజిఆర్ఎస్‌కు వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు.
ఆయన మంగళవారం పూసపాటిరేగ మండలంలో పర్యటించారు. స్థానిక తాహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఫైళ్లను, పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీలు, మ్యుటేషన్లు పరిశీలించారు. వాటి స్థితిని తెలుసు కున్నారు. నిర్ణీత కాలవ్యవధిలోగా, లబ్దిదారులు సంతృప్తి చెందే విధంగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, ఐవిఆర్ఎస్‌పై సమీక్షించారు. ప్రజల సంతృప్త స్థాయిని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఏప్రెల్ నెలలో పంపిణీ చేయాల్సిన పాసుపుస్తకాలను అన్నివిధాలుగా పరిశీలించి, తప్పులు లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను మాత్రమే రూపొందించి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ వెంకటరమణ, హెచ్‌డిటి సంజీవ్‌కు మార్, మండల సర్వేయర్ గణపతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీతంలో "వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్" పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో "వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్"పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం యొక్క రెండవ రోజు శిక్షణా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ట్రైనర్ గా విచ్చేసిన ఎం.శివనాగరాజు వి.ఎల్.ఎస్.ఐ ప్రాథమిక అంశాల ప్రాముఖ్యత, విషయాన్ని క్రమబద్ధంగా అభివృద్ధి చేసే విధానం, అలాగే వి.ఎల్.ఎస్.ఐ. రంగంలో అవసరమైన పునాది జ్ఞానంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు వి.ఎల్.ఎస్.ఐ రంగంలో చిప్ డిజైన్, తయారీ మరియు సెమీకండక్టర్ పరికరాల అభివృద్ధి చేసే ఎన్విడియా, ఇంటెల్ మరియు టి.యెస్.ఎం.సి కంపెనీల ప్రాముఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి భారత దేశంలో భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ రంగంలో అభివృద్ధి గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు చిప్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్లు, డిస్ప్లే ఫ్యాబ్స్, ప్యాకేజింగ్ యూనిట్ల గురించి మరియు భవిష్యత్తులో యువతకు ఉద్యోగావకాశాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారిలో పరిశోధనా మరియు వ్యవస్థాపక దృక్పథాన్ని అభివృద్ధి చేసి, భవిష్యత్ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రేరణనిచ్చింది.

# జే.ఈ.ఈ మెయిన్స్‌లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు విజయభేరి








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జెఈఈ మెయిన్స్ ఫేస్-1 ఫలితాలలో నెల్లూరు శ్రీ చైతన్య విద్యా సంస్టల విద్యార్థిని విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. దేశం మొత్తానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల నుండి ఒకే విద్యార్థి పి.మోహిత్ 300కు 300 సాధించి శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రతిష్టలను పెంచారు. నెల్లూరు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో అత్యధికంగా 99.29 పర్సెంటేజ్‌తో విజయ దుందుబీ మోగించారని నెల్లూరు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజిఎం జి.శ్రీరామ్ తెలిపారు. జెఈఈ మెయిన్స్ పలితాలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్‌లో నెల్లూరు శ్రీ చైతన్య విద్యార్థులు 100 పర్సెంట్‌కి సి.వెంకటసుభాష్ చంద్రకి 99.29 శాతం, పి.షాహితికి 79 శాతం, కె.తేజ నరసింహాచౌదరికి 98 శాతం, షేక్ అరమాన్ సయ్యద్‌కు 98.40 శాతం, షేక్ తాహేర్ బాషాకు, 98.37 శాతం, మహమ్మద్ ఇమాన్‌కు 96 శాతం, సునయనకు 95.71 శాతం 95 పర్సెంటెల్ పైగా 12 మంది విజయం సాధించారన్నారు. 90 శాతం, పర్సెంటేజ్‌కు పైగా 18 మంది 85 శాతం పైగా 102 మంది విజయం సాధించారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు అధ్యాకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జెఈఈ అడ్వాన్స్‌లో కూడా అత్యధిక మార్కులు సాధించి శ్రీ చైతన్య మార్కును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, అన్ని బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# బస్సు - టాటా మ్యాజిక్ వ్యాన్ ఢీ - ఆరుగురికి గాయాలు : సబ్ ఇన్స్పెక్టర్ యు.మహేష్








**బొండపల్లి/గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని బొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల గొట్లాం గ్రామ సమీపంలో, గాయత్రి కళాశాల దాటిన తర్వాత (విజయనగరం వైపు) జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యు.మహేష్ అందించిన వివరాల ప్రకారం, విజయనగరం నుంచి గజపతినగరం వైపు గజపతి నగరం నుంచి విజయనగరం వైపు వెళుతున్న వెళ్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యాన్లో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలు అయ్యాయని, ఒకరి పరిస్థితి విషమంగా ఉందని ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయని ఎస్సై యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. గాయపడిన వారిని 108లో విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు క్షతగాత్రులు వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. సంఘటనా స్థలంలో ఎస్.ఐ యు.మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఆరా శ్రీ దత్త

**- అతి చిన్న వయసులోనే వికసించిన విద్యా కుసుమం - 44 సెకన్లలో 7 సాంప్రదాయ హిందూ శ్లోకాలు పఠనం - చిన్నారి ముమ్మిడివరపు ఆరా శ్రీ దత్తకు ఉన్నతాధికారుల అభినందనలు**







**అమలాపురం, (రాజధాని వార్తలు):** పువ్వు పుట్టగానే పరిమళిస్తుందంటారు. అటువంటి ఓ కుసుమం అతి చిన్న వయస్సులోనే ప్రతిభను చాటి రికార్డు నమోదు చేసింది.
మన దేశ సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ తనదైన శైలిలో సాంప్రదాయ హిందూ శ్లోకాలను అవలీలగా పఠించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానాన్ని సంపాదించింది అమలాపురం డీపీఎస్ విద్యా కుసుమం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురం రూరల్ మండలం కామనగరువు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నర్సరీ చదువుతున్న ముమ్మిడివరపు ఆరా శ్రీ దత్త తన అద్భుతమైన జ్ఞాపక శక్తికి, పఠన నైపుణ్యాలకు గాను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందింది. 4 సంవత్సరాల 6 నెలల వయసున్న ఆ చిన్నారి ఎటువంటి అంతరాయం లేకుండా నిరలగ్గళంగా ఒక్క ప్రయత్నంలోనే 7 సాంప్రదాయ హిందూ శ్లోకాలను విజయవంతంగా పఠించింది. కేవలం 44 సెకన్లలో స్పష్టమైన ఉచ్చారణతో తనదైన ప్రత్యేకమైన శైలిలో ఆత్మవిశ్వాసంతో ఈ పఠనాన్ని పూర్తి చేసింది. ఈ అద్భుతమైన విజయంతో ఆమెకున్న అసాధారణ జ్ఞాపకశక్తి, ఏకాగ్రత ఆ చిన్నారికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ బిరుదును సంపాదించి పెట్టింది. ఈ సందర్భంగా చిన్నారి ఆరా శ్రీ దత్తను జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, ఆర్డీవో కె మాధవిలు అభినందిస్తూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.
అలాగే ఆ చిన్నారికి డీపీఎస్ పాఠ శాల చైర్మన్ నంద్యాల నాయుడు, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మనువిహార్‌లు తమ అభినందనలు తెలియజేశారు.

# సంపాదకీయం

## కనపడని ఎప్‌స్టీన్‌ల మాటేమిటి?

కనీవినీ ఎరుగని అకృత్యాలకు పాల్పడ్డ జెఫ్రీ ఎడ్వర్డ్ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అన్ని ఫైళ్లను విడుదల చేశామని అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించిన రెండు రోజుల్లోనే తాను నిర్దోషి అన్న విషయం రుజువయిందని, ఆ నేరస్థుడితో తనకు ఎలాంటి సంబంధాలు లేవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఫైళ్లలో ట్రంప్ పేరు 38 వేల సార్లు ప్రస్తావితమయినప్పటికీ, వాటిలో పేర్లు దొర్లినంత మాత్రాన అందరికీ ఎప్‌స్టీన్ ఘోర కృత్యాలతో సంబంధం ఉన్నట్లు కాదని కూడా అమెరికా న్యాయశాఖ ప్రకటించింది. ఎప్‌స్టీన్ ఈ-మెయిల్స్‌లో ఉన్నవారి పేర్లపై, ఇంటర్నెట్‌లో వస్తున్న రకరకాల ఫోటోలపై మరికొంత కాలం సోషల్ మీడియాలో అనేకానేక వదంతులు రావచ్చు కాని అమెరికానే కాకుండా ఎన్నో దేశాలను కుదిపి వేసిన ఎప్‌స్టీన్ ఉదంతానికి తెరదించే ప్రయత్నం చాలా బలంగా జరుగుతోంది. నిజానికి 2019లో ఎప్‌స్టీన్ అమెరికా జైలులో శవమయి తేలినప్పుడే అతడి నేరాలకు మసిపూసి మారేడుకాయ చేసే ఘట్టంలో ఒక ప్రధాన అంకం ముగిసినట్లయింది. అమెరికా ప్రధాన పార్టీల అగ్రనాయకులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులకు ఎప్‌స్టీన్‌తో ఉన్న సంబంధాల విషయమై తామిక ప్రకటించాల్సింది ఏమీ లేదని అమెరికా న్యాయ శాఖ చెప్పడంతో అనేక మంది ఊపిరి పీల్చుకునే ఉంటారు. పైకి మర్యాదగా కనిపించే ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోని డొల్లతనం, రాజకీయ వ్యవస్థల్లోని మురికి ఉబికి బయటకు వచ్చి తమను ముంచేయడాన్ని వారెలా ఆహ్వానిస్తారు? ఎప్‌స్టీన్ ఫైళ్లు బయటపడితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికీ ముప్పు వాటిల్లవచ్చని ఆయన ప్రత్యర్థులు అనేకమంది భావించారు. అయితే అది టీ కప్పులో తుఫానుగానే తేలిపోయింది. ట్రంప్ పని నిమిత్తమై మోదీ ఇజ్రాయిల్ వెళ్లారనే విషయం మినహా ఆ ఈ-మెయిల్స్‌లో మోదీ గురించి ఇంకెలాంటి ప్రస్తావన ఎక్కడా లేదు. ఇక కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరి గురించి అనేకసార్లు ప్రస్తావనకు వచ్చినప్పటికీ ఎప్‌స్టీన్ నేర కార్యకలాపాల్లో ఆయన పాల్గొన్నారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. తాను ఒక అంతర్జాతీయ శాంతి సంస్థలో పనిచేస్తున్నప్పుడు, ఒక ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా ఉన్న ఎప్‌స్టీన్ తనకు పరిచయమయ్యారని, ఆ తర్వాత భారత్‌కు ప్రయోజనాలు సమకూర్చేందుకు అతడి సహాయం తీసుకున్నానని హర్దీప్‌సింగ్ వాదిస్తున్నారు. భారత విదేశాంగ శాఖ నుంచి 2013లో పదవీవిరమణ చేసిన హర్దీప్‌సింగ్ 2019లో కేంద్ర మంత్రి మండలిలో నియమితులయ్యారు. మాజీ దౌత్యవేత్తకు ప్రధాని మోదీ అనేక కీలక బాధ్యతలు అప్పజెప్పారంటే అంతర్జాతీయ స్థాయిలో ఆయనకు, దేశానికి ఉపకరించే పనులు హర్దీప్‌సింగ్ చేసిపెట్టే ఉంటారనడంలో అతిశయోక్తి లేదు. ఎప్‌స్టీన్ వ్యవహారం ఏమి చెబుతోంది? భారతదేశంలోనే కాదు, మరే దేశంలో కూడా న్యాయపాలన సమానంగా లేదని స్పష్టం చేస్తోంది. వ్యక్తుల సంపద, పలుకుబడి, సామాజిక హోదాతో సంబంధం లేకుండా అందరికీ సమానంగా న్యాయం లభించే అవకాశం ప్రపంచంలో ఎక్కడా లేదని, దర్యాప్తు ప్రక్రియలో సంస్థాగత బలహీనతలు అంతటా ఉంటాయని వెల్లడించింది. ఆర్థిక శక్తి, రాజకీయ పలుకుబడి దన్నుతో నేర న్యాయ విచారణ వ్యవస్థను లెక్కచేయకుండా ఘోర కృత్యాలకు పాల్పడే తత్వం ప్రబలిపోవడం ఆధునిక న్యాయవ్యవస్థకు ఒక ప్రధాన సవాలుగా ఉన్నది. మైనర్ బాలికల అక్రమ రవాణాకు ఎప్‌స్టీన్ పాల్పడ్డాడన్న ఆరోపణలు 2005లోనే వచ్చినప్పటికీ అమెరికా న్యాయవ్యవస్థ పట్టించుకోలేదు. 2008లో అరెస్టయినప్పుడు తనపై అభియోగాన్ని ఎప్‌స్టీన్ అంగీకరించాడు. తద్వారా తనపై న్యాయ విచారణ తీవ్రత తగ్గించుకునే అతడి ప్రయత్నాలకు న్యాయవ్యవస్థ తల ఒగ్గింది. కొద్ది నెలలు కస్టడీలో ఉన్నప్పటికీ ఆ సమయంలో తన పలుకుబడితో చట్టవిరుద్ధ కార్యకలాపాలు యథావిధిగా జరిపినా చూసీ చూడనట్లు ఊరుకుంది. బాధితుల ఆక్రందనలు, కొత్త ఆరోపణలు వెల్లువెత్తడంతో 11 ఏళ్ల తర్వాత 2019లో అతడిపై కేసు మళ్లీ తెరిచి చివరకు అరెస్ట్ చేశారు. అరెస్టయిన కొద్ది రోజులకే జైలులలో ఎప్‌స్టీన్ అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అది ఆత్మహత్యగా నిర్ధారించారు. మీడియా వార్తలు, ప్రజల డిమాండ్ల వల్ల ఎప్‌స్టీన్ ఫైళ్లను విడుదల చేశారు. ఎందరో హేమాహేమీల పేర్లు బయటకు వచ్చి సంచలనం సృష్టించాయి. విషాదకరమైన విషయం ఏమంటే ప్రపంచమంతా ఇలాంటి ఎప్‌స్టీన్‌లతోనే నిండిపోయింది. రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని ఎప్‌స్టీన్ లాంటి వ్యక్తులు పెద్ద మనుషులుగా వెలిగిపోతుంటారు. ఎలాంటి డిగ్రీ అంటూ లేకపోయినా ఒకప్పుడు టీచర్‌గా పనిచేసిన ఎప్‌స్టీన్ చనిపోయే నాటికి 600 మిలియన్ డాలర్ల ఆస్తులకు అధిపతి. న్యూయార్క్ నగరంలో అతి పెద్ద విలాసవంతమైన బంగళా, రెండు ద్వీపాలు, న్యూమెక్సికో, పారిస్‌లలో ఇళ్లు, అనేక కార్లు, ప్రైవేట్ విమానాలు, పలు సంస్థల్లో భారీ పెట్టుబడులు ఆయనకు ఉన్నాయి. ఇవన్నీ ఎలా వచ్చాయి? అమెరికా అధ్యక్షులు ట్రంప్, బైడెన్, క్లింటన్; కుబేరులు ఎలాన్ మస్క్, మెలీనా ట్రంప్, బిల్‌గేట్స్‌తో పాటు అనేక మంది దేశాధినేతలు, వ్యాపార ప్రముఖులు, ఉన్నతాధికారులతో సంబంధాలు నెలకొల్పుకుని పబ్బం గడుపుకున్న వ్యక్తి ఎప్‌స్టీన్. కనీసం వంద దేశాల రాజకీయ నాయకులు, సీనియర్ దౌత్యవేత్తలు, 200 మందికి పైగా బిలియనీర్లు, కార్పొరేట్ అధిపతులు అతడి ఉచ్చులో చిక్కుకున్నారు. అనేకమంది ప్రజా ప్రతినిధులకు, న్యాయవాదులకు, చివరకు మీడియా సంస్థలకు నిధులు అందించాడు. యూనివర్శిటీలు, పరిశోధనా సంస్థలకు ఆర్థిక సహాయమందించాడు. చివరకు నోమ్ ఛామ్‌స్కీ వంటి ప్రగతిశీల మేధావి కూడా అతడి ఆదరాన్ని పొందిన వారిలో ఉన్నారు.

# అంగరంగ వైభవంగా 35వ వార్డులో శ్రీశ్రీశ్రీ దుర్గాల అమ్మవారి జాతర మహోత్సవ వేడుక

**- 35వ వార్డు పరిధిలో ప్రసాద్ గార్డెన్స్, దుర్గమాంబ యువజన సంఘం, పెరికి వీధి, పూర్ణ మార్కెట్ వద్ద సాంస్కృతిక కార్యక్రమములు - 34వ వార్డులో జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ మరియు వివిధ వార్డ్ వివిధ వార్డులో గ్రామ దేవత జాతర మహోత్సవ వేడుకలతో నియోజవర్గంలో జరిగిన సంబరాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్థానిక నాయకులు మరియు భక్తులతో పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ దేవతల పండగలు వైభవంగా జరగడానికి ప్రతి ఒక్కరు ఎంతో కష్టపడ్డా రని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పైన ఉండాలని తెలి పారు. దక్షిణ నియోజకవర్గం అనేక ప్రాంతాల్లో నిరంతరం గ్రామ దేవత పండగలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా ఖరారుకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతాభినందనలు**

**- హర్షం వ్యక్తపరిచిన ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా ఖరారుకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతాభినందనలు హర్షం వ్యక్తపరిచిన ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్ యాత. బీసీల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోటే సాధ్యం అని తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు వీలుగా రాష్ట్రంలో బీసీల జనాభా అధ్యయనానికి డెడికేటెడ్ కమిషన్ను నియమించనుంది. ఏకసభ్య కమిషన్‌ను నియమించేందుకు సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆమోద ముద్ర వేశారు. ఎస్సీ వర్గీకరణలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా నిర్దేశిత సమయంలో పకడ్బందీగా పూర్తి చేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రానే డెడికేటెడ్ కమిషన్గా నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి అధ్యయనానికి 30 నుంచి 45 రోజులు గడువు ఇవ్వ నున్నారు. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేయనుంది. దీన్ని నిర్ధారించేందుకు ప్రామాణిక డేటా కోసం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే)ను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలిసింది.

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**తిరుపతి, (రాజధాని వార్తలు):** యాస్కి కమిటీ నివేదికను బయట పెట్టాలి. స్విమ్స్ కార్మికులకు న్యాయం చేయాలి. అమలు చేయక పోవడంతోనే దశలవారి ఆందోళన కార్యక్రమం చేపడుతు న్నాం మంగళవారం శ్రీదేవి కాంప్లెక్స్‌లోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సిమ్స్ కాంట్రాక్టర్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మాధవ్ సిఐటియు నగర అధ్యక్షురాలు బుజ్జి సిమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రవి మాట్లాడుతూ తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్‌లో పని చేస్తున్న కార్మికులకు ప్రస్తుతం ఉన్న శానిటేషన్ హోదాను తొలగించి వార్డు బకాయిలుగా పరిగణించాలని కార్మికులకు సంబంధించిన గ్యాస్కి కమిటీ నివేదికను బయటపెట్టి కార్మికులకు వేతనాలను వెంటనే పెంచాలని ఈ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కార్మికులు మరియు సిఐటియు పదే పదే టిటిడి మరియు సిమ్స్ యాజమాన్యం కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం కార్మికులు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారని తెలిపారు. గత సంవత్సరం కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా అధికారులు కార్మికులతో చర్చలు జరిపి మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే మూడు నెలల గడువు ముగిసి 8 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ఆసుపత్రి సేవలకు ఆటంకం కలగకూడదనే బాధ్యతతో కార్మికులు ఓపికగా ఎదురు చూస్తున్నారు. కానీ అధికారులు మాట నిలబెట్టుకోకపోగా, మోసపూరితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. కార్మికుల వేతనాల పెంపుకు ఆటంకంగా ఉన్న శానిటేషన్ హోదాను తొలగించి, గతంలో లాగా వార్డు బాయిలుగా పరిగణిస్తూ వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మూడు నెలల గడువు కోరారు. టీటీడీ ఈవో, కలెక్టర్, స్విమ్స్ డైరెక్టర్ తదితర పెద్దలు సమావేశమై ఇచ్చిన హామీని కార్మికుల సమక్షంలో ప్రకటించారు. ప్రకటించి ఏడాది కాలం కావస్తున్నప్పటికీ హామీలు అమలు చేయకపోవడం దారుణం. కార్మికుల సహనాన్ని పరీక్షించడం దారుణం. కార్మికుల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడానికి ఉన్న శ్రద్ధ సమస్య పరిష్కరించడానికి లేదు ఎందుకు? పేదలన్న కారణం ఒక్కటే కదా? దళితులంటే చిన్నచూపు, దళిత మహిళలంటే లెక్కలేనితనం, దురంకారంతో ప్రవర్తిస్తున్న అధికారుల వైఖరి మారేది ఎన్నడు? ఇచ్చిన హామీలను కూడా అమలు చేయించుకోవడానికి పేదలు అల్లాడిపోవాలా? ఆకలితో అలమటించాలా? అందుకే సిఐటియు కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లకు అండగా నిలబడింది. సమ్మె సమయంలో అధికారులు అంగీకరించిన అన్ని డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే మరోమారు కార్మికులు పోరాట మార్గాన్ని ఎంచుకోవాల్సిన స్థితి ఏర్పడింది. దీనికి టీటీడీ మరియు స్విమ్స్ యాజమాన్యాలదే బాధ్యత. కార్మికుల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగితే సిఐటియు గట్టిగా ప్రతిఘటిస్తుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమాలకు సన్నద్ధమవుతున్నాము. కరపత్రాల విడుదల, నిరసన ప్రదర్శనలు, గేటు మీటింగులు, వినతి పత్రాల సమర్పణ వంటి కార్యక్రమాలను నిర్వహించుచున్నాము. అనంతరం కూడా అధికారులు స్పందించకపోతే స్విమ్స్ ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్షలను చేపట్టాలని యూనియన్ నిర్ణయించింది. సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని మరోమారు అధికారులను కోరుతున్నాము. ఈ న్యాయ పోరాటానికి మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మేధావులు మరియు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని సిఐటియు కోరారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్మికులు గోపి వి సూరి వెంకటేష్ మారి ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# జెఈ మెయిన్స్‌లో కెఎస్‌ఎన్ విద్యార్థుల ప్రతిభ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సోమవారం విడుదలైన జెఈ మెయిన్స్ ఫలితాలలో సామర్లకోట కెఎస్ఎన్ కళాశాల విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ దేశావ్యాప్తంగా 13,04,653 విద్యార్థులు ఈ పరీక్షను వ్రాయగా దానిలో తమ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభను కనపరినట్టు తెలిపారు. త్వరలో వీరంతా ఎన్ఐటి, ఐఐటి జీఎఫ్టి వంటి జాతీయస్థాయి యూనివర్సిటీలలో సీట్స్ కైవసం చేసుకోబోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జెఈ మెయిన్స్‌లో ప్రతిభను కనపరచిన విద్యార్థులను కళాశాల ఏవో వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ కె వి కుమారి, కళాళాల డైరెక్టర్ పి శ్రీను, తదితరులు అభినందించారు.

# ఎఫ్ఆర్కే రైస్ కొరతపై ప్రహ్లాద్ జోషికి విన్నపం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ఆర్కే రైస్ కొరత తీర్చాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని విన్నవించినట్లు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల పద్మజ అన్నారు. పెద్దాపురం ఆర్యవైశ్య సేవాసంఘం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో పీడీఎస్ బియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని కేంద్రమంత్రికి వివరించడం జరిగిందన్నారు. ఎఫ్ ఆర్కే బియ్యాన్ని ఉత్పత్తిలో ఎదుర్కొంటున్న సవాల్‌ను అధిగమించేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో తీసుకు రావాలని కోరినట్టు ఆమె చెప్పారు. సాంకేతిక సిబ్బందిని కూడా నియమించి పేదలకు అవసరమైన పోషక విలువలతో కూడిన బియ్యాన్ని అందించేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆమె అన్నారు. ఈ సమావేశంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బొలిశెట్టి రామకుమార్, ఒడమాని రమేష్, దేవాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాపు కళ్యాణ మండపానికి నిధులు రూ.75 లక్షలు మంజూరు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 75 లక్షలు మంజూరు చేశారు. మంగళవారం డిసిసిబి చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణానికి చెందిన తెలగ కాపు సంఘం నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను మర్యాదపురంలో కలిశారు. పెద్దాపురంలో 15 ఏళ్లుగా కాపు కళ్యాణ మండపం అసంపూర్తిగా నిలిచిపోయిందని, భవనం పూర్తి కాకపోవడంతో శుభకార్యాలు చేసుకునేందుకు ఇబ్బంది ఎదురవుతుందని, నిధులు మంజూరు చేసి కళ్యాణమండపం పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాపు కళ్యాణ మండపం అన్ని హంగులతో పూర్తి చేసేందుకు ఎంపీ లాడ్స్ విధుల నుండి రూ. 75 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ప్రైవేట్ కళ్యాణ మండపాలకు ధీటుగా అత్యాధునిక హంగులతో నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ కాపు సంఘం నాయకులు అడిగిన వెంటనే పెద్ద మనసుతో నిధులు మంజూరు చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలు పుతున్నానన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి కాపు సామాజిక ప్రతినిధులు ముందుకొచ్చి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కాపు సంఘం నాయకులు పసుపులేటి సాయిబాబు, పెద్దిరెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

# టాక్సిక్‌పై ఎన్నో వార్తలు.. క్లారిటీ ఇవ్వని మేకర్స్




కన్నడ రాక్ స్టార్ యష్ నటిస్తున్న పాన్ ఇండియా సినిమా టాక్సిక్ మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమాకు గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నప్పటికీ చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టలేదు. అయినప్పటికీ ఈ సినిమా గురించి రోజుకో ఊహాగానం నెట్టింట వినిపిస్తోంది. అందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ప్రముఖ వెబ్‌సైట్‌లో టాక్సిక్‌కు సంబంధించిన కథా సారాంశం ప్రత్యక్షమైంది. అందులో టాక్సిక్ మూవీ 1940 నుంచి 1970 వరకు గోవా నేపథ్యంగా సాగే పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్ అని, హింస, భయం, ద్రోహంతో నిర్మితమైన ఒక క్రైమ్ సామ్రాజ్య ఎదుగుదల చుట్టూ కథ తిరుగుతుందని పేర్కొన్నారు. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. వాస్తవానికి టాక్సిక్ మూవీ ఎప్పుడో రిలీజవాల్సింది కానీ షూటింగ్ మొత్తం పూర్తైన తర్వాత మూవీలోని ఓ కీలక భాగాన్ని తిరిగి రీ షూట్ చేశారని వార్తలొచ్చాయి. పైగా అవుట్‌పుట్‌తో సంతృప్తి చెందని యష్ స్వయంగా కొన్ని సీన్స్‌లో జోక్యం చేసుకుని మార్పులు చేయించడంతో పాటూ, కొన్ని సీన్స్‌కు గోస్ట్ డైరెక్షన్ కూడా చేశారని ఊహాగానాలు ప్రచారం చేస్తున్నాయి. అయితే వీటిలో ఏ వార్త పైనా ఎవరూ రెస్పాండ్ అయింది లేదు. మొన్నా మధ్య టాక్సిక్ నుంచి టీజర్ రిలీజైనప్పుడు అందులోని కాన్సెప్ట్ విషయంలో అందరూ ఆసక్తి చూపించినప్పటికీ, టీజర్ ప్రెజెంటేషన్ విషయంలో మాత్రం టాక్సిక్ ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. ఆ టీజర్‌పై వచ్చిన విమర్శలను మర్చిపోయేలా చేయాలంటే వెంటనే టాక్సిక్ మేకర్స్ మరేదైనా వీడియో కంటెంట్‌ను రిలీజ్ చేసి ఉండాల్సింది కానీ అది చేయలేదు. అసలే టాక్సిక్ మూవీకి బాక్సాఫీస్ వద్ద పోటీ కూడా గట్టిగానే ఉండబోతోంది. ఈ సినిమాతో పాటూ దురంధర్: ది రివెంజ్ కూడా అదే రోజున రిలీజ్ కాబోతుంది. దురంధర్ మూవీ ఫస్ట్ పార్ట్ భారీ సక్సెస్‌ను అందుకోవడంతో ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలుండటం సహజం. దానికి తోడు ఈ సినిమా ప్రాంతీయ భాషల్లో కూడా రిలీజ్ కానుండటంతో టాక్సిక్‌కు పోటీ మరింత ఎక్కువ కానుంది. ఇలాంటి పరిస్థితుల్లో దురంధర్ పోటీని తట్టుకోవాలంటే టాక్సిక్ మంచి ప్రమోషనల్ కంటెంట్‌ను రిలీజ్ చేసి సినిమాకు ఉన్న బజ్‌ను విపరీతంగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిలీజ్‌కు మరో నెల రోజులు మాత్రమే టైమ్ ఉండటంతో ఇప్పుడైనా టాక్సిక్ చిత్ర బృందం ప్రమోషన్స్‌పై ఫోకస్ చేసి, సినిమాలోని సాంగ్స్, ట్రైలర్‌ను ఆడియన్స్‌లోకి వీలైనంత ఎక్కువగా తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి.

అప్పుడే టాక్సిక్‌కు మంచి ఓపెనింగ్స్ దక్కే అవకాశముంటుంది. కియారా అద్వానీ, నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ట్రైలర్ మార్చి 10న రిలీజవుతుందని వార్తలొస్తున్నాయి కానీ ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ మాత్రం రాలేదు. ఏమైనా టాక్సిక్ టీమ్ కథ విషయంలోనూ, ట్రైలర్ విషయంలోనూ, ప్రమోషన్స్ విషయంలోనూ సైలెంట్‌గా వ్యవహరిస్తే ఇక కష్టం. ఇప్పటికైనా మేకర్స్ ఈ విషయాల్లో క్లారిటీ ఇస్తే బావుంటుంది. కెవిఎన్ ప్రొడక్షన్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# మహేష్–సందీప్ వంగ ప్రాజెక్ట్ సాధ్యమేనా?



తెలుగులో అర్జున్‌రెడ్డి, హిందీతో యానిమల్ వంటి సంచలన చిత్రాలని అందించి మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా మారిపోయాడు సందీప్‌రెడ్డి వంగ. ఇండియాలోని టాప్ డైరెక్టర్లలో ఒకడిగా భారీ పాపులారిటీని సొంతం చేసుకున్న సందీప్‌రెడ్డి వంగ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందిస్తున్న భారీ యాక్షన్ డ్రామా స్పిరిట్. డైలాగ్ వీడియోతోనే సినిమాపై అంచనాల్ని పెంచేసిన సందీప్ ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్‌ని పరుగులు పెట్టిస్తున్నాడు. ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ఫస్ట్ టైమ్ నటిస్తుండటం, రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట కేకపుట్టించడంతో ఈ ప్రాజెక్ట్‌ని సందీప్ రెడ్డి వంగ మామూలుగా తీయడం లేదని, ఓ రేంజ్‌లో తెరపైకి తీసుకొస్తున్నాడనే చర్చ మొదలైంది. అందుకు తగ్గట్టే కీలక క్యారెక్టర్లలో త్రిప్తి దిమ్రీని హీరోయిన్‌గా, ప్రధాన పాత్రల్లో వివేక్ ఓబెరాయ్, కాంచన, ప్రకాష్ రాజ్ లాంటి వారిని తీసుకోవడంతో సహజంగానే స్పిరిట్ మూవీపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత సందీప్‌రెడ్డి వంగ సూపర్ స్టార్ మహేష్‌తో క్రేజీ మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని వార్తలు షికారు చేస్తున్నాయి. అంతే కాకుండా ఈ భారీ ప్రాజెక్ట్‌ని ఏషియన్ సినిమాస్ సునీల్ నారంగ్ నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఇది ఇప్పట్లో సాధ్యం అయ్యేనా? అని కొంతమంది చర్చించుకుంటున్నారు. సందీప్‌రెడ్డి వంగ ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్– మూవీని రూపొందిస్తున్నాడు. ఇది పూర్తయిన తరువాత రణ్‌బీర్ కపూర్‌తో యానిమల్ పార్క్‌ని పూర్తి చేయాలి. ఆ తరువాత అల్లు అర్జున్ హీరోగా టి సిరీస్ బ్యానర్‌పై ఓ భారీ మూవీని చేయాలి. ఇప్పటికే దీనికి సందీప్ రెడ్డి వంగ కమిట్ అయి ఉన్నాడు. ఇవన్నీ పూర్తి కావాలంటే మరో రెండు మూడేళ్ల సమయం పడుతుంది. మహేష్ కూడా ఇప్పుడు రాజమౌళి డైరెక్షన్‌లో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న వారణాసిలో నటిస్తున్నాడు. త్వరలో ఈ మూవీ షూటింగ్ పూర్తవుతుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ 7న భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని ప్రమోషన్స్ పూర్తయి సినిమా రిలీజ్ అయ్యే వరకు మహేష్ డేట్స్ లభించని పరిస్థితి. అయితే సందీప్‌తో చేయాలనుకున్న రణ్‌బీర్ కపూర్ రామాయణ పార్ట్ 1, పార్ట్ 2లతో బిజీగా ఉన్నాడు. ఆ తరువాత సంజ్ లీలా భన్సాలీ లవ్ అండ్ వార్ ఉంది కాబట్టి తను ఇప్పట్లో ఫ్రీ అయ్యే అవకాశం లేదు. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ డైరెక్షన్‌లో పాన్ వరల్డ్ మూవీ చేస్తున్నాడు. ఇది పూర్తి కాకుండానే లోకేష్ కనగరాజ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసి దాన్ని కూడా మొదలు పెట్టేస్తున్నాడు. దీని తరువాత త్రివిక్రమ్ పాన్ ఇండియా మూవీ ఉంది. ఇవన్నీ పూర్తయితే కానీ సందీప్‌కు డేట్స్ ఇవ్వడు. ఇలా సందీప్‌తో చేయాల్సిన అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్ వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. కాబట్టి సందీప్‌కు ఉన్న ఏకైక ఆప్షన్ మహేష్. అందుకే స్పిరిట్ తరువాత వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే నిజమైతే మహేష్ ఫ్యాన్స్‌కి పండగే అని టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

# మరో పండక్కి అప్పుడే పెద్ద క్యూ.. విన్నర్ ఎవరో?






టాలీవుడ్‌లో ప్రతి పండుగకు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తూ ఉంటాయి. ఈ ఏడాది సంక్రాంతి ఫెస్టివల్‌కు బోలెడు సినిమాలు థియేటర్స్‌లో సందడి చేశాయి. మంచి వసూళ్లు సాధించాయి. దీంతో ఇప్పుడు అందరి ఫోకస్ దసరా పండుగ పై పడింది. ఆ ఫెస్టివల్ వస్తే స్టార్ హీరోల సినిమాలు వరుసగా రిలీజ్ అవుతుంటాయి. ఇప్పుడు 2026 దసరాకు అప్పుడే పెద్ద క్యూ కట్టేశాయి. స్టార్ హీరోల నుంచి యంగ్ స్టార్స్ వరకు అందరూ తమ సినిమాలను పండుగ కానుకగా విడుదల చేయాలని ప్లాన్ చేస్తుండటంతో ఈసారి పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు మేకర్స్ అధికారిక ప్రకటనలు చేయడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదటగా నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఎన్‌బికె 111 మూవీ దసరా బరిలో నిలవనుంది. వారిద్దరూ ఇప్పటికే కలిసి చేసిన వీర సింహారెడ్డి మూవీ భారీ విజయాన్ని అందుకోవడంతో.. కొత్త సినిమాపై అంచనాలు అందరిలో పెరిగాయి. టైటిల్ కూడా ప్రకటించకముందే ఆ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ నెలకొనడం విశేషం. బాలయ్య మాస్ ఎలిమెంట్స్‌తో వచ్చే ఆ చిత్రం దసరా సీజన్‌కు పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఉండనుందని సినీ ప్రియులు, అభిమానులు ఫిక్స్ అయిపోయారు. అదే సమయంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ కూడా దసరా కానుకగా అక్టోబర్ 16న విడుదలకు సిద్ధమవుతోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. యాక్షన్, ఎమోషన్స్ ఉన్న కథతో ప్రేక్షకులను అలరించనుంది.

ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా బాక్సాఫీస్ వద్ద ఆ సినిమాకు భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయమని చెప్పాలి. బాలయ్య, ప్రభాస్‌తో పాటు యంగ్ హీరో రోషన్ మేక కూడా దసరా రేసులో అడుగుపెడుతున్నారు. ఆయన నటిస్తున్న రొమాంటిక్ లవ్ స్టోరీ ఏమో ఏమో ఇది మూవీ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ తెచ్చుకుంది. హిట్ ఫేమ్ దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన టీజర్ యూత్‌ను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆడియన్స్‌లో పాజిటివ్ బజ్ కనిపిస్తోంది. తమిళ స్టార్ శివకార్తికేయన్ నటిస్తున్న శేయోన్ తెలుగులోనూ దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. కమల్ హాసన్ నిర్మిస్తున్న ఆ మూవీ.. విలేజ్ బ్యాక్ డ్రాప్‌తో సాగే పవర్ ఫుల్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే దసరా సెలవులు ఎక్కువ రోజులు ఉండటం నిర్మాతలకు ప్లస్ పాయింట్. ఒకేసారి నాలుగు ఐదు సినిమాలు విడుదలైనా కలెక్షన్లకు మంచి అవకాశం ఉంటుంది, కానీ పోటీ గట్టిగా ఉంటుంది. కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉన్న సినిమాలే చివరికి విన్నర్స్‌గా నిలుస్తాయి. మరి ఏ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అందాల జాతర మొదలుపెట్టిన నభానటేష్!



టాలీవుడ్ కు 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో బాగా దగ్గరైన కన్నడ సోయగం నభా నటేష్, సోషల్ మీడియాలో తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. అచ్చమైన తెలుగు అమ్మాయిలా లెహంగాలో మెరుస్తూ, తన చిరునవ్వుతో అందాల జాతరను తలపిస్తోంది. గ్లామర్ పాత్రలకే కాదు, సంప్రదాయబద్ధమైన లుక్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలి ఉందని నభా మరోసారి నిరూపించుకుంది. ఈ పిక్స్ చూస్తుంటే నభా రీ–ఎంట్రీ అదిరిపోనుందని అర్థమవుతోంది. సాధారణంగా నభా నటేష్ అంటే మనకు ఆ చలాకీతనం, మాస్ డైలాగులు గుర్తొస్తాయి. కానీ ఈసారి ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అదిరిపోయే డ్రెస్సులో, కళ్ళలో ఒకరకమైన మెరుపుతో ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారుకే కాదు, పెద్ద వారికి కూడా నచ్చేలా ఎంతో హుందాగా ఉన్నాయి. ఈ ఫోటోల కింద ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. మనం ఇంట్లో మనిషి లాగ సహజంగా కనిపిస్తున్న నభాను చూసి, అందమంటే నీదేనమ్మా, లుక్ సో బ్యూటీ అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నభా నటేష్ కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఒక ప్రమాదం వల్ల ఆమె భుజానికి తీవ్ర గాయమైంది. దీనివల్ల ఆమె దాదాపు రెండేళ్ల పాటు వెండితెరకు దూరంగా ఉండాల్సి వచ్చింది. చివరిగా డార్లింగ్ అనే సినిమాలో చేసింది. అది అంతగా ఆడలేదు, అయితే ఆ కష్టకాలంలో ఎంతో ధైర్యంతో ఆమె పోరాడి, మళ్ళీ పూర్వపు ఫిట్‌నెస్‌ను సాధించింది. ఇప్పుడు వరుసగా కొత్త ప్రాజెక్టులకు సంతకం చేస్తూ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ఘనంగా మొదలుపెట్టింది. నిఖిల్ సరసన 'స్వయంభూ' వంటి భారీ చిత్రాల్లో నటిస్తూనే, ఇలాంటి గ్లామర్ ఫోటోషూట్‌లతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. కష్టాలను అధిగమించి మళ్ళీ వెలుగులోకి రావడం ఆమెలోని ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. నభా నటేష్ కేవలం అందం మాత్రమే కాదు, అద్భుతమైన నటనతోనూ మనల్ని అలరించింది. ఇప్పుడు ఆమె చేస్తున్న ఈ అందాల జాతర చూస్తుంటే, రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో మరిన్ని బ్లాక్ బస్టర్ హిట్లు ఆమె ఖాతాలో చేరతాయని స్పష్టమవుతోంది. ఇక సాధారణ ప్రేక్షకులకు కూడా ఆమె హుందాతనం ఎంతో నచ్చుతోంది. తన నవ్వుతో, నటనతో నభా ఇలాగే మరిన్ని తరాల వారిని అలరించాలని, తెలుగు వెండితెరపై తిరుగులేని నటిగా ఎదగాలని కోరుకుందాం.

# పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహంలో కనిపించని హాస్టల్ వార్డెన్

## - నెలలు గడుస్తున్నా కనిపించని భద్రుడు - ఇంట్లోనే ఉండి చక్రం తిప్పుతున్న హాస్టల్ వార్డెన్ - ఆడిట్ పేరుతో హాస్టల్‌కు డుమ్మా




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంలోని పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహానికి దుమ్ముగూడెం నుండి భద్రయ్య అనే హాస్టల్ వార్డెన్ బదిలీపై భద్రాచలంలో గల పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర హాస్టల్‌కు రావడం జరిగింది. అతని నివాసము భద్రాచలంలో ఉండగా హాస్టల్‌కు గత ఏడు నెలలుగా హాస్టల్‌కి రావడం లేదు. సమాచారం తెలిసి అనేకమార్లు హాస్టల్‌కు వెళ్లి ఎంక్వయిరీ చేసాము అయినా అతని జాడ కనపడలేదు ఎక్కడ ఉన్నారు అని అడగగా ఐ టి డీ ఏలో ఆడిట్ జరుగుతుంది అనీ తెలియపరచగా ఐటిడిఏలో వెళ్లి అక్కడ కూడా అతని గురించి ఎంక్వయిరీ చేసినాము అసలు ఇప్పుడు ఆడిట్ లేదు అని సమాచారం తెలిసింది. అయినను అతనకు మళ్లీ అనేకసార్లు ఫోన్లు చేసి అడిగినాము. నేను ఐ టి డి ఏలో ఉన్నాను అని మళ్లీ అదే సమాధానము చెప్పుకుంటూ వచ్చాడు. హాస్టల్లో సిబ్బందిని అడగగా వార్డెన్ సారు ఫోన్ చేసి ఏ రోజు ఏం చేయాలో మాకు తెలియజేస్తారు అని మాకు తెలియ పరిచారు. మేము అదే వంటలు, టిఫిన్, తయారుచేసి పిల్లలకు పెడతాము అని సమాధానం తెలియపరిచారు. ఈ విషయం గురించి అడగగా మీరు ఎవరికి చెప్తారు చెప్పుకోండి నాకు ఏమీ కాదు అనే సమాధానము చెప్పటం విడ్డూరంగా ఉంది. కాబట్టి ఐటీడీఏ పిఓ మరియు డిడి అశోక్ ఐటీడీఏ పరిధిలో గల పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడ విషయాలు అడిగి తెలుసుకుని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# పట్టణంలో 'పింక్' టాయిలెట్ల నిర్మాణ స్థలం పరిశీలన : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గల జిల్లా ఆసుపత్రి సమీపంలో నిర్మించతలపెట్టిన పింక్ కమ్యూనిటీ టాయిలెట్ల ప్రతిపాదిత స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ముఖ్యంగా రద్దీగా ఉండే జిల్లా ఆసుపత్రి ప్రాంతానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం అత్యాధునిక వసతులతో కూడిన పింక్ టాయిలెట్లను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు, ప్రయాణికులకు, స్థానికులకు అందుబాటులో ఉండేలా స్థలం ఉండాలన్నారు. స్థల పరిశీలన చేసిన ఆయన అధికారులకు పలు మార్గదర్శకాలు జారీచేశారు. స్థలానికి సంబంధించిన పరిపాలనాపరమైన అనుమతులు త్వరగా పూర్తి చేసి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన తప్పనిసరి : డీసీపీఓ అల్లు సత్యనారాయణ స్పష్టీకరణ





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** బాల్య వివాహ రహిత సమాజం కోసం కృషిచేయాలని, ఇందుకు అవగాహన తప్పనిసరి అని జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం కొమరాడ మండలంలో గల తులసి వలస మరియు కిమిశీల గ్రామాల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. బాల్య వివాహాలు చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం, బాల్యవివాహం చేసే వారికి రెండేళ్లు జైలు శిక్ష, లక్ష రూపాయల జరీమానా విధిస్తారని తెలిపారు. అలాగే బాల్యవివాహాలు చేయమని ఆయా గ్రామ మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి.తవిటి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో పిల్లలకు చదివించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని చెప్పారు. పిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించి, ఆ తర్వాత మాత్రమే పెళ్లి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు, తదితరులు పాల్గొన్నారు.

# వాంకుడోత్ కృష్ణనాయక్ ఇంటి ఆవరణలో ఘనంగా సేవాలాల్ 287వ జయంతి వేడుకలు





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పటల్ రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ సతీమణి రజనీకుమారి ఇంటి ఆవరణ నందు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయం కృషితో ఎదగాలని తద్వారా అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త. ఆయనను బంజారాలు (లంబాడీలు) తమ ఇష్టదైవంగా పూజిస్తారు. ఆయన ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లాలోని గొత్తి సమీపంలోని సేవాగఢ్ (రామచంద్రపురం)లో జన్మించారు. అహింస, శాంతి మరియు మానవత్వాన్ని ఆయన బోధించారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బన్సీలాల్ హెల్త్ డిపార్ట్మెంట్, భూక్యా రంగ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన్న సిద్ధులు, భూక్యా రంజిత్ నాయక్, మదర్, హెచ్ఎం భాష, జూనియర్ కాలేజ్ లెక్చరర్ మాన్సింగ్, మోతిలాల్ స్కూల్ అసిస్టెంట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, లైబ్రరియన్ గరుడాచలం, హెచ్ఎం మదార్ నాయక్, భూక్యా మాన్ సింగ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ బిక్షపతి బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాచిపెంట మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు గుండెపోటుతో మృతి

## - భౌతికాయాన్ని సందర్శించి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర



**సాలూరు, (రాజధాని వార్తలు):** ఏవో తిరుపతి హఠాన్మరణంతో కన్నీటి పర్యాంతమైన తోటి ఉద్యోగులు. పుడమితల్లి ఒడిలో నిస్వార్థ సేవలు అందిస్తూ నిత్యం వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేసే వ్యక్తిత్వం గల పాచిపెంట మండలం వ్యవసాయశాఖ అధికారి కొల్లి తిరుపతి రావు (50 సం.లు)గారు గుండెనొప్పి రావడంతో విజయనగరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులుడమాజీ గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు పీడిక.రాజన్నదొర ఈరోజు సాలూరు పట్టణం వెలమ పేటలో ఉన్న కొల్లి.తిరుపతిరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఆయన ఆకస్మిక మృతి చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరానన్నారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి తిరుపతిరావు కుటుంబ సభ్యులతో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ వారిని ఓదార్చి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. రైతులు పట్ల ఎనలేని సేవలు అందిం చారని పలువురు కొనియాడారు. ఏవో తిరుపతిరావు హఠాన్మ రణం జీర్ణించుకోలేని వార్త అని, విధి నిర్వహణలో ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తోటి ఉద్యోగులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజక వర్గ తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ నాయ కులు, స్నేహితులు, బంధువులు, తోటి ఉద్యోగస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలి పైడిరాజు ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న సిరమ్మ




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం నగరపాలక సంస్థ ఇందిరానగర్ 34వ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బాలి పైడిరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు బాలి ప్రతాప్ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్ అధ్యక్షురాలు సిరమ్మ బాలి పైడిరాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని బాలి పైడిరాజు చిత్రపటానికి పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని సిరమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోటవాసు తదితరులు పాల్గొన్నారు.

# వేటగాని వలస వెళ్లే దారికి మోక్షం ఎప్పుడు అంటున్న గిరిజనులు



**పాచిపెంట, (రాజధాని వార్తలు):** గిరిజనులు వేటగానివలస వెళ్లే రహ దారి పూర్తిస్థాయిలో పాడైపోయిన పట్టించుకోని నేతలు. ఎన్ని అర్జీలు ఇచ్చిన స్పందించని అధికారులు. రోడ్డు మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టి ప్రయాణికులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా ఇంటికి చేరుకునే విధంగా చూడాలని కోరుతున్న ఆదివాసీ గిరిజన సంఘం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని వేటగాని వలస వెళ్లే రూటు రహదారి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని రామయ్య, సతాబి సర్పంచు శిల్పజన్ని రామయ్య, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలకు వెళ్లాలన్న గిరిజన హిల్టాపు ప్రాంతాల్లో గిరిజనులు ఆసుపత్రికి రావాలన్నా తంగలం ప్రాంతం నుంచి రావాలన్నా మోట కూడు, సతాబి నుంచి సాలూరు పాచిపెంట రావాలన్న ఉపాధ్యాయులు స్కూలుకు వెళ్లాలన్న తీవ్రమైనటువంటి కష్టాలు పడుతున్నటువంటి పరిస్థితి. అధికారులందరికీ తెలుసు అయినా ఈ రోడ్డు పట్ల నిర్లక్ష్యం మానుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి వెనకబడినటువంటి ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. చిన్నపాటి వర్షం వస్తే ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గర్భిణీ స్త్రీలు కష్టాలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు రాష్ట్ర మంత్రివర్యులు స్పందించి రోడ్డు పనులు వేగవంతం చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

# గనుల లీజుకు త్వరగా అనుమతులు : జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** నిబంధనలను పరిశీలించిన అనంతరం, గనుల లీజుకు వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేస్తామని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ చెప్పారు. భారీ, చిన్నతరహా గనుల బ్లాక్సకు సంబంధించి రాష్ట్రస్థాయి మొదటి సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆధ్వర్యంలో అమరావతిలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, గనులశాఖ డిడి సూర్యచంద్రరావు, వివిధ ప్రాజెక్టుల ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, గరివిడి మండలం మందిరవలస, చీపురుపల్లి మండలం నిమ్మలవలస, నెల్లిమర్ల మండలం జగ్గిరాజుపేట తదితర గనుల బ్లాకుల పరిస్థితిని వివరించారు. వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వీలైనంత త్వరగా వాటికి ఎన్ఓసి మంజూరు చేస్తామని తెలిపారు.

# అంబేద్కర్‌కు మంద కృష్ణ మాదిగ క్షమాపణలు చెప్పాలి

**- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంద కృష్ణపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**- అమలాపురంలో మంద కృష్ణ మాదిగ పర్యటనను అడ్డుకుంటాం : దళిత సంఘాలు**




**అమలాపురం, (రాజధాని వార్తలు):** మంద కృష్ణ మాదిగ నీ జీవితం ఏంటి, అంబేద్కర్ జీవితం ఏంటి అసలు అంబేద్కర్ లేకపోతే నువ్వెక్కడ ఉండేవాడివి అది తెలుసుకొని మాట్లాడు అంటూ దళిత సంఘాల నాయకులు తీవ్రంగా హెచ్చరిం చారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్‌పై మందకృష్ణ మాదిగ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా అంబేద్కర్‌కు మందకృష్ణ క్షమాపణ చెప్పాలని దళిత నేతలు డిమాండ్ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని బుద్ధ విహా ర్‌లో మంగళవారం దళిత సంఘాల నేతలు సమావేశమై అంబేద్కర్‌పై మందకృష్ణ మాదిగ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మీ బ్రతుకంతా కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవడమే కదా అంటూ మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నీవు ఇప్పటివరకు స్వేచ్ఛగా బ్రతికినా, రిజర్వేషన్‌లు అనుభవించినా అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే అని తెలియదా అంటూ దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా ప్రతీ మండలంలో నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. వెంటనే అంబేద్కర్‌కు క్షమాపణలు చెప్పకపోతే నువ్వు ఎక్కడ తిరిగినా నిన్ను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కౌలు రైతుల ధర్నాను విజయవంతం చేయండి



**కాజులూరు, (రాజధాని వార్తలు):** రైతుల సమస్యలపై ఈ నెల 23న కాకినాడ కలెక్టరేట్ దగ్గర నిర్వహించే 30 గంటల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పిలుపునిచ్చారు. కౌలు రైతుల సంక్షేమం కోరుతూ కాజులూరు మండల మహాసభ మండల అధ్యక్షులు సువారు గోవిందు అధ్యక్షతన కాజులూరు స్థానిక అంబేద్కర్ భవనంలో మహాసభ జరిగింది. ఈ మహాసభలో గత కార్యక్రమాలు సమీక్షించుకుని భవిష్యత్తులో మూడు సంవత్సరాల కాలంలో ఏ సమస్యల మీద పని చేయాలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వల్లు రాజ బాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విత్తనచట్టం తీసుకు రావడం రైతులకు నష్టదాయకమని, ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెంచిన కారణంగా వ్యవసాయ ఖర్చులు బాగా పెరిగిపోగా రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు అన్ని విధాలుగా దగా చేసిందన్నారు. కనీసం పండించిన ధాన్యానికి అమ్ముకునేందుకు కార్డు లేకపోవడం, అన్నదాత సుఖీభవ సొంత రైతులకైతే ప్రభుత్వం డబ్బులు వేసింది గాని కౌలు రైతులకు ఒక్క రూపాయి కూడా వేయలేదన్నారు. అలాగే సిసి ఆర్సి చట్టం మార్పు చేసి ఎల్ఇసి చట్టం తీసుకొస్తామని చెప్పి నేటికీ తీసుకు రాలేదన్నారు. పంట నష్టం జరిగి మూడు నెలలు కావస్తున్నా నేటికీ ఒక్క రూపాయి వేయలేదని, ఇటువంటి అనేక సమస్యలపై ఈనెల 23వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద 30 గంటలు దీక్ష చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం కొత్త మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుపోడి భూచక్రం, పెద్దింశెట్టి త్రిమూర్తుల నామాచంద్రావు, గంజా అప్పారావు, దంగేటి శ్రీనివాసు, ఎం జానకి రామయ్య, చీకట్ల శ్రీనివాసు కడలి రాంపండు, అడపా ఆదినారాయణ, కట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే శాప్ లీగ్ లక్ష్యం

**- యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు గొప్ప సదవకాశం**





**అమలాపురం, (రాజధాని వార్తలు):** శాప్ లీగ్ – 2026 పేరిట సంవత్సరం పొడవునా యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే మల్టీ-స్పోర్ట్స్ లీగ్ పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో షాప్ లీగ్ పేరిట చదరంగం పోటీలను జిల్లా కలెక్టర్ దంపతులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 నుంచి 20 సంవత్సరాల మధ్య ఉన్న బాలురు, బాలికల క్రీడాకారులు ప్రత్యేకంగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు. 31 విభాగాలలో ఈ క్రీడా పోటీలను 26 జిల్లాల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాలో సెలెక్షన్‌లు రాష్ట్ర స్థాయి టోర్నీలు జరుగుతాయన్నారు. గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన ప్రైజ్ మనీ, టాలెంట్ స్కాట్లు ఉంటాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ కార్డ్‌తో జిల్లా నివాసితులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. శాప్ వెబ్‌సైట్ లేదా యూట్యూబ్ లింక్‌ల ద్వారా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సంప్రదిస్తే రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో గ్లోబల్ స్థాయి క్రీడాకారులను సృష్టించడమే లక్ష్యంగా శాప్ లీగ్ 2026 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శాప్ లీగ్ 2026లో 31 విభాగాలలో క్రీడలను యువ క్రీడాకారుల అభివృద్ధికి రూపొందించారన్నారు. బాక్సింగ్, చదరంగం, సైక్లింగ్, వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో వాలీబాల్ బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, బీచ్ హ్యాండ్ బాల్ స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బీచ్ ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ ఆర్చరీ, జూడో, జిమ్నాస్టిక్స్, హాకీ, బీచ్ కబడ్డీ రైఫిల్ షూటింగ్, బీచ్ సెపక్‌తక్రా, అథ్లెటిక్స్ (మాస్టర్స్), షటిల్ బ్యాడ్మింటన్ (మాస్టర్స్), పారా స్పోర్ట్స్ (అథ్లెటిక్స్), పారా స్పోర్ట్స్ (స్విమ్మింగ్) పారా స్పోర్ట్స్ (రైఫిల్ షూటింగ్) క్రీడా పోటీలు ఉన్నాయన్నారు. క్రీడా ప్రతిభాపాటవాలు నైపుణ్యం వెలికి తీయడానికి ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ గల యువ క్రీడాకారులను గుర్తించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి నెల మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించేందుకు శాప్ లీగ్స్ స్పోర్ట్స్ క్యాలెం డర్ – 2026 ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ లీగ్ పోటీలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత గల క్రీడా విభాగాల్లో నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారు లకు శాప్ ఉత్తమ శిక్షకులచే ప్రత్యేక శిక్షణ అందించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం శాప్ లీగ్స్ ప్రధాన ఉద్దేశమన్నారు. చదరంగం అండర్-13, 15, 17 & 19 మరియు సైక్లింగ్ అండర్-18 జూనియర్స్ వ్యక్తిగత సమయ ప్రయాణం& మాస్టర్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు ఈనెల 24న సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విజేత లైన చెస్ క్రీడాకారులను ఫిబ్రవరి 21, 22 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. అలాగే సైక్లింగ్ విభాగంలో గెలుపొందిన క్రీడాకారులను ఫిబ్రవరి 28 మరియు మార్చి 1 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని వెల్లడించారు. ఈ క్రీడా పోటీలు అన్నీ కూడా స్పోర్ట్స్ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో విఆర్ రుద్ర, కార్యదర్శి కె ఈశ్వరరావు, ఉమెన్ కార్యదర్శి రమాదేవి, పిఈటిలు బిఎస్ఎన్ మూర్తి, టీవీ సురేష్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కోర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణలపై అధికారులు పట్టదా... శ్యామ్ దయాకర్ ఆరోపణలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి పాల్పడుతూ భూ ఆక్రమణదారులకు కొమ్ము కాస్తున్నారని రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి రొక్కం శ్యామ్ దయాకర్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీలోని 8/3 సర్వే నెంబర్ గల జగ్గమ్మ గారిపేట, గౌతమ్ మోడల్ స్కూలు ప్రక్కన కొంత మంది ఆక్రమణదారులు ఏవిధమైన డిటిసిపి లే అవుట్ పర్మిషన్ లేకుండా ఇండ్ల స్థలము, ప్లాట్లు క్రింద విక్రయిస్తున్నట్టు చెప్పారు. ఈ ఆక్రమణ దారులు ఈ స్థలాన్ని బ్యాంక్ నుండి ఆక్షన్‌లో పొందినట్టు చెబుతున్నారన్నారు. వారు 8/3 సర్వే నెంబర్ ఎంత భూమి కొన్నారనేది నిర్ధారణ కాలేదని, వారు చుట్టు ప్రక్కల వున్న ప్రభుత్వ స్థలం, పోరంబోకు స్థలాలను అన్ని కలుపుకొని అనాధికారంగా ప్లాట్లుగా విభజించి అమ్మివేస్తున్నట్టు ఆరోపించారు. సరైన రోడ్డు, విద్యుత్ సదుపాయాలు లేకుండా లే అవుట్‌కు ప్రక్క కాళీ స్థలములు, పార్కుకు స్థలములు కేటాయించకుండా డిటిసిపి లే అవుట్ నిబంధనలకు విరుద్ధముగా విక్రయ బోర్డులు పెట్టి విక్రయిస్తున్నారన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఏ విధమైన చర్యలు తీసుకోలేదని, పైగా వారు ఎల్ఆర్ఎస్‌కి అప్లయ్ చేసారని తెలుపుతున్నారన్నారు. ఇంతవరకు 8/3 సర్వే నంబర్ లోని ఆక్రమణదారుల భూమి ఎంత అన్నది నిర్ధారణ చేయలేదని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ భూ కుంభకోణంలో, ఆక్రమణదారులు సామర్లకోట మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లించినట్టు విమర్శలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో వినియోగదారులు ప్లాటులు కొంటే ఇబ్బందులు గురి అవుతారని, కాబట్టి వినియోగదారులు ఈ ప్లాట్‌ల కొనుగోలు విషయంలో జాగ్రత్త వహించాలని దయాకర్ సూచించారు. ఈ సందర్భంగా శ్యామ్ దయాకర్ వెంట కౌన్సిలర్ నేతల హరిబాబు, మాల మహానాడు నాయకులు ఉన్నారు.

# చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా పని చేయాలి



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** అంగన్వాడిలలోని చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించాలని సి.డి.పి.ఓ.లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అం గన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వయసుకు తగినట్లుగా పిల్లల బరువు, ఎదుగుదల ఉండాలన్నారు. పోషకాహార లోపం, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఇలాంటి పిల్లలు ఉన్న అంగన్వాడి కేంద్రాలతో పాటు సూపర్వైజర్లు లేని ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలపైనా సిడిపిఓలు మరింత దృష్టి సారించాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. నెల రోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడు తున్న చిన్నారులకు మంచి ఆహారాన్ని ఎన్.ఆర్.సీ.లో కాకుండా స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారుల ఇంటి వద్దే అందించేందుకు ప్రభుత్వపరంగా ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. ఈ విధంగా బాధ పడుతున్న చిన్నారులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా సహాయం లభించేలా తాను కూడా చర్యలు తీసుకుంటానన్నారు. సి.డి.పి.వో.లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అంగన్‌వాడి సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చినఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి.మాధురి పాల్గొన్నారు.

# చేజర్లలో 3,745 మందికి నులిపురుగుల మాత్రలు



**చేజర్ల, (రాజధాని వార్తలు):** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు మింగించారు. మొత్తం 3,942 మంది లక్ష్యంగా పెట్టుకోగా, 3,745 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేసి మింగించారు. ఈరోజు మాత్ర మింగని పిల్లలకు ఈ నెల 24న 'మాప్-అప్ డే' నిర్వహించి తిరిగి మాత్రలు ఇవ్వనున్నట్లు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ షేక్ మెహతాబ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోడిపాడు లుంబిని పాఠశాల, మడపల్లి ఎంపీపీ పాఠశాలలను సందర్శించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. అలాగే డాక్టర్ అంశుధర్ మాముడూరు, అగ్రహారం పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ, పీహెచ్ఎన్, ఆరోగ్య సహాయకులు అరుణ, చిన్నయ్య మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో రక్తహీనత తగ్గించడమే ప్రధాన లక్ష్యం




**రేణిగుంట, (రాజధాని వార్తలు):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రేణిగుంటలోగల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే జరిగింది. ఈ సం దర్భంగా డాక్టర్ చక్రపాణి మరియు రేణిగుంట మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర, హెడ్మాస్టర్ శ్యామలతో కలిసి విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మండలంలో 1 నుండి 19 సంవత్సరాలు వయసు కలిగిన 24053 మంది పిల్లలకు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల కడుపులో, ప్రేవులలో ఉన్న నులిపురుగుల నిర్మూలనకై ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండలాభివృద్ధి అధికారి విద్యార్థులలో రక్తహీనతను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ మని పేర్కొంటూ, చిన్నారుల్లో నులిపురుగుల వలన వచ్చే అనర్థాలను గురించి వివరించారు. ఏదైనా కారణం చేత గైర్హాజరైన పిల్లలకు 24వ తేదీన మాప్ అప్ డే రోజున ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగిస్తారని అన్నారు. 1 నుంచి 19 సంవత్సరాలలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు కళాశాలలలో ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్హెచ్పీలు, స్కూల్ టీచర్లు, అంగన్వాడీలు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు రక్తహీనత గురించి, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత, నులిపురుగుల నివారణ గురించి అలాగే బహిరంగ మల విసర్జన చేయరాదని అది అనాగరికమని, మరుగుదొడ్లు, టాయిలెట్స్ వాడుకోవాలని మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర తెలిపారు. మండల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అనేక ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు మరియు సేవల ద్వారా ప్రజారోగ్యానికి సేవలు చేస్తోందని ఎమ్పీడీవో కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, ఎమ్పీడీవో రవిచంద్ర, ప్రధానోపధ్యాయిని శ్యామల, హెల్త్ సూపర్వైజర్ కామరాజు, ఎఎన్ఎం రేవతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త శాంతి పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699



# డాక్టర్ కే.లక్ష్మణ్‌కి ఘన స్వాగతం



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్‌కి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు బిజెపి నాయకులతో కలిసి కోలా ఆనంద్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొదలియార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వరప్రసాద్, వణుకుల క్షత్రియ డైరెక్టర్ తేజవతి, రేణిగుంట మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, వెంకటరమణా రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు శ్రీకాంత్, వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కూరకాల్వ వేణు ముదిరాజ్‌ని జాతీయ అధ్యక్షులు అభినందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, వేణు ముదిరాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లీజు ప్రాతిపదికన అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఉద్యానవన నర్సరీ ఏర్పాటుకు పెన్నా, సంగం బ్యారేజ్ పరిసర లేక మరేదైనా ప్రాంతంలో అనువైన ప్రదేశంలో 5 సంవత్సరముల లీజు ప్రాతిపదికన అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులు ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ఉద్యాన వన శాఖ అధికారులు ఆయా మండలాలలో ఒక ప్రత్యేక థీంతో పనిచేసి ఆ మండలాలకు గుర్తింపు వచ్చేలా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యసాధన కాకుండా వినూత్నంగా ఆలోచించ వలసిన అవసరం ఉందని, తదనుగుణంగా నెల్లూరు జిల్లా వైపు అందరిని ఆకర్షించేలా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ప్రాధాన్యతా రంగాలలో ఉద్యాన వన శాఖ ఒకటి అని అన్నారు. కలువాయి, సైదాపురం మరియు దుత్తలురులో ఉన్న కోల్డ్ స్టోరేజ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఫాం పాండ్స్‌ను పంచవలసిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా పాలీ హౌసెస్‌లను పెంచాలని రాష్ట్రం మొత్తం నెల్లూరు వైపు చూసేలా ఉండాలన్నారు. ఉద్యాన వన అధికారులు శాస్త్రీయ దృక్పదం నుండి బయటికి వచ్చి వినూత్నంగా ఆలోచించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కొత్తదనంతో పెద్ద పెద్ద



ఆలోచనలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు, దానికి అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఒక జిల్లా ఒక ప్రాడక్ట్‌గా గుర్తింపు ఉండాలన్నారు. మోడరన్ నర్సరీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఉద్యానవన శాఖ సంబందిత శాఖలతో సమన్వయ పరచుకోవాలన్నారు. ప్రతి మండలం ఒక ఉద్యాన పంటల హబ్‌గా ఉండలాన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి నాగరాజకుమారి, మెప్మా అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణా రెడ్డి ఆ శాఖ అమలు చేస్తున్న పనుల పురోగతి పేపవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే శాప్ లీగ్ లక్ష్యం

## - యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు గొప్ప సదవకాశం





**అమలాపురం, (రాజధాని వార్తలు):** శాప్ లీగ్ – 2026 పేరిట సంవత్సరం పొడవునా యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే మల్టీ-స్పోర్ట్స్ లీగ్ పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో షాప్ లీగ్ పేరిట చదరంగం పోటీలను జిల్లా కలెక్టర్ దంపతులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 నుంచి 20 సంవత్సరాల మధ్య ఉన్న బాలురు, బాలికల క్రీడాకారులు ప్రత్యేకంగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు. 31 విభాగాలలో ఈ క్రీడా పోటీలను 26 జిల్లాల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాలో సెలెక్షన్‌లు రాష్ట్ర స్థాయి టోర్నీలు జరుగుతాయన్నారు. గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన ప్రైజ్ మనీ, టాలెంట్ స్కాట్లు ఉంటాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ కార్డ్‌తో జిల్లా నివాసితులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. శాప్ వెబ్‌సైట్ లేదా యూట్యూబ్ లింక్‌ల ద్వారా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సంప్రదిస్తే రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో గ్లోబల్ స్థాయి క్రీడాకారులను సృష్టించడమే లక్ష్యంగా శాప్ లీగ్ 2026 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శాప్ లీగ్ 2026లో 31 విభాగాలలో క్రీడలను యువ క్రీడాకారుల అభివృద్ధికి రూపొందించారన్నారు. బాక్సింగ్, చదరంగం, సైక్లింగ్, వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో వాలీబాల్ బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, బీచ్ హ్యాండ్ బాల్ స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బీచ్ ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ ఆర్చరీ, జూడో, జిమ్నాస్టిక్స్, హాకీ, బీచ్ కబడ్డీ రైఫిల్ షూటింగ్, బీచ్ సెపక్‌తక్రా, అథ్లెటిక్స్ (మాస్టర్స్), షటిల్ బ్యాడ్మింటన్ (మాస్టర్స్), పారా స్పోర్ట్స్ (అథ్లె టిక్స్), పారా స్పోర్ట్స్ (స్విమ్మింగ్) పారా స్పోర్ట్స్ (రైఫిల్ షూటింగ్) క్రీడా పోటీలు ఉన్నాయన్నారు. క్రీడా ప్రతిభాపాటవాలు నైపుణ్యం వెలికి తీయడానికి ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ గల యువ క్రీడాకారులను గుర్తించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి నెల మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించేందుకు శాప్ లీగ్స్ స్పోర్ట్స్ క్యాలెం డర్ – 2026 ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ లీగ్ పోటీలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత గల క్రీడా విభాగాల్లో నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారు లకు శాప్ ఉత్తమ శిక్షకులచే ప్రత్యేక శిక్షణ అందించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం శాప్ లీగ్స్ ప్రధాన ఉద్దేశమన్నారు. చదరంగం అండర్–13, 15, 17 & 19 మరియు సైక్లింగ్ అండర్–18 జూనియర్స్ వ్యక్తిగత సమయ ప్రయాణం& మాస్టర్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు ఈనెల 24న సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విజేత లైన చెస్ క్రీడాకారులను ఫిబ్రవరి 21, 22 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. అలాగే సైక్లింగ్ విభాగంలో గెలుపొందిన క్రీడాకారులను ఫిబ్రవరి 28 మరియు మార్చి 1 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని వెల్లడించారు. ఈ క్రీడా పోటీలు అన్నీ కూడా స్పోర్ట్స్ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో విఆర్ రుద్ర, కార్యదర్శి కె ఈశ్వరరావు, ఉమెన్ కార్యదర్శి రమాదేవి, పిఈటిలు బిఎస్ఎన్ మూర్తి, టీవీ సురేష్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కోర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan